# మాబడి

అత్తయ్యా ! నన్ను మరీ మొహమాట పెట్టేస్తున్నారు. ఇన్ని యిబ్బందుల్లో మీరిలా అంతేసి డబ్బులుపోసి వాచీ ఎందుకు కొనుక్కొచ్చారు. బ్యాంకులోవున్న మీ గొలుసు విడిపించుకొచ్చినా బావుండేది. పోనీ ఎలాగూ తెచ్చారు. రమకు బావుంటుంది....

అదేంటి రామా? వొద్దువొద్దంటూ అలా పారిపోతావేం ? నిన్నటి దాకా నువ్వు నాతో నాన్నని అడిగిపెట్టమని గుసగుసలు పోలేదు ! ఈ యిబ్బందులన్నీ చూస్తూ నాకే నోరురాలా! ఇప్పుడెలాగూ తెచ్చారుగా ! తీసుకో..

నన్ను బాగా మొహమాట పెట్టేస్తున్నారు. తోడపుట్టిన సొంత అన్నయ్య యింటిలోనూ యింత ఆదరం దొరుకుతుందనుకోను. ముక్కు మొహం తెలియని నన్ను మీరింతలా ఆదరిస్తున్నారు. ఇది ఏనాటి అనుబంధమో !.

బావుంది రమా ! నేను ఎప్పటికీ యిక్కడే వుంటే అక్కడెలాగా ? ఈ కొద్దిరోజుల్లోనే ఎంత లావెక్కానో చూడు. పాత జాకెట్లు పట్టక నువ్వేగా మొన్న రెండు కొత్త జాకెట్లు కుట్టించుకొచ్చిందీ ! మీరింతలా సుఖపెట్టేస్తే ఆనక పనికి బద్ధకిస్తావేమో... ఈ కాస్తదానికి అంత రెస్టవసరం లేదులే.

వాళ్ళొస్తే రేపోమాపో నేను వెళ్ళి పోతానంటావు. వెళ్ళక తప్పదుగా మరి.

బావుందత్తయా ! రమ విలేజి క్యాంపెయిన్ వెళ్తే చూస్తుంది. మరి నేనెలా తెలుసుకోదం అంటావు. ఎవరోఒహరు చెప్పకపోతే ఎలా తెలుస్తాయని మీరనేది నిజమే. మామయ్యని ఓ నెల లీవు పెట్టమనరాదు! పొద్దున్నుంచి రాత్రిదాకా పనితో సతమతమయ్యే మీకు కొంత రెస్టూ దొరుకుతుంది. మీవంటివాళ్ళొస్తే మా వాళ్ళందరికీ ఎంతో తృప్తిగానూ వుంటుంది. మీలాంటివాళ్ళు యింతంత దూరాన వుండికూడా మా ఆపదల్లో తోడుగా వుంటారన్న విషయం మావాళ్ళకు ఎంత ధైర్యాన్నిస్తుందో!...

నాది ఏపాటి చదువు రమా! ఇపుడు చదువను రాయను బాగానే వస్తుందిగానీ ఎంతైనా మీ కాలేజీలాంటి చదువు కాదుగా!....

ఏంటి రమా ! నువ్వు రోజురోజుకు మరీ చిన్నపిల్లవై పోతున్నావు. సరే, చెప్తాగానీ ! అబ్బో అలా చెయ్యి పట్టి లాగబోకు. నొప్పిగా వుంది.

ఊరకే విన్నట్టుకాదు. ఈసారి సెలవుల్లో విలేజి క్యాంపెయిన్ చేస్తానన్న నీమాట నిలబెట్టుకోవాలి. ఆఁ!

* * *

అదిలాబాద్ ఆవల మహారాష్ట్ర. గఢ్‌చిరోలి జిల్లాలో 'కొయినూర్' అనే గిరిజన గూడెం వుంది. గూడెం అంటే మన గిరిజన గూడేల్లాకాదు. మహా అయితే మొత్తం యాభయి గుడిసెలుంటాయి.

చుట్టూతా పర్వతాలు, వాటిమధ్య కొన్ని పొలాలు. పొలాలు అంటే తరి అనుకొంటారు కొందరు. కాని కాదు. అన్నీ రాళ్ళురప్పలు, వానకు పండితే పండినట్లు, లేకపోతే ఎండినట్లు.

ఆ యాభై కుటుంబాల్లో సోమన్న కుటుంబం ఒకటి. సోమన్న బలగం కొంచెం పెద్దదే. ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు. అయితే చిన్నాడు సుక్కు పాలయినా మరవకముందే తల్లీదండ్రీ మలేరియాతో పోయారు. ఇద్దరు అన్నలు వేరే గూడేల్లోకి యిల్లరికం వెళ్ళారు. ఇద్దరు అక్కలు ఆ గూడెంలోనే వుంటారు. పిల్లలు ఎదిగి ఎవరి సంసారం వాళ్ళదైపోయింది. సోమన్నకు కూడ యిద్దరు పిల్లలు. తమ్ముడికి యింకా పెళ్ళి కాకపోవడంతో అన్నతోనే వుంటున్నాడు.

సోమన్న అందరు గిరిజనుల్లాగే అమాయకుడు. సుక్కు సోమన్న కన్న మరీ అమాయకుడు. పెళ్ళీడొచ్చినా పెళ్ళనే ధ్యాసేలేదు. వదినంటే కన్నతల్లిలా ప్రాణం. వదిన మాట జవదాటడు. వదినకి అంతే తన పెద్ద కొడుకన్నట్టు ఆప్యాయంగా చూసుకుంటుంది.

సుక్కు అమాయకుడే కాని చుట్టూ కోటగోడలావున్న దండకారణ్యం అంటే ఎంతో యిష్టం. పక్కనే పారే గోదావరి అంటే మరీ యిష్టం. గోదావరి ఒడ్డుకు పొగాకు, మిరప, కందగడ్డ, గోంగూర పండిస్తాడు. వేసే ప్రతిది రెండు మూడు మడులే, కాని వాటినే ప్రాణంగా చూసుకొంటాడు. మరి అదొక్కటే కదా లంచాలు దండగలు లేకుండా పండించుకోగలగే జాగా !

సుక్కు మహాపిరికివాడు. బహుశా అందుకేనేమో. అంతకు ముందొకసారి రెండెకరాల అడవి సాఫుచేసుకొని దున్నుకుంటే జరిగిన సంఘటనలు సుక్కును వెంటాడుతూ యింకా భయపెడుతూనే వున్నాయి. ఆ పొలాన్ని ఫారెస్టువాళ్ళు లాగేసుకున్నారు. కొర్డులచుట్టూ తిప్పారు, దండగలు వేశారు. ఎన్నో చిత్రహింసలు పెట్టారు. అంతేకాదు ఓ సారి వదినని ఘోరంగా చెరిచి పోయారు. అవన్నీ సుక్కుకి గుర్తొచ్చినప్పుడల్లా భయంతో వణికిపోతాడు.

మళ్ళీ ఓ అరెకరం పొలం చేశారు అడవి నరికి. అన్నీ రాళ్ళు రప్పలు, అందులో పేరుకు వరే పండిస్తారు. తినేది మాత్రం వరి అన్నంకాదు. ఆ బియ్యం పిండివిసిరి రోజూ యింత అంబలి తాగుతారు. ఎప్పుడైనా అందులోకి యింత కంకగుజ్జు దొరుకుతుంది. పంట చేతికొచ్చేదాకా వాళ్ళంతా పల్లె వదిలేసి పొలాల్లోనే పాకల్లో వుంటారు.

* * *

మేం వెళ్ళేసరికి సాయంత్రమైంది. గూడెంనిండా గడ్డిగాదం పెరిగి ఆకులురాలి పాడుబడినట్టుగా వుంది. ఒక్కొక్కరే పొలాలనుండి గూడేనికి చేరారు. ఆ పూట మనుషుల అలికిడితో ఆ గూడెం మళ్ళీ కళకళలాడింది.

వెదురు నరికే కూలీ పెరగడం గురించి మీటింగ్ నడుస్తోంది. సుక్కు మెల్లిగా నాదగ్గరకొచ్చాడు. నాకు అప్పటికే కొంత పరిచయం. కొత్తలో మమ్మల్ని చూసి దొంగలనుకొని భయపడిపోయాడట ! వాళ్ళ వదిన చెప్పింది.

పలకరింపుగా నవ్వాను. కొంచెం ధైర్యంగా మరోసారి నవ్వుతూ చూశాడు సుక్కు. నేను మళ్ళీ నవ్వాను. కొంచెం భయం తగ్గినట్టుంది. నాచేతిలోని రైఫిల్‌పై చేయివేశాడు. నేను ఏమనలా! ఏమన్నా మళ్ళీ భయంతో ముడుచుకుపోతాడు.

మా స్క్వాడ్‌లో నేనంటేనే కొంచెం దగ్గరికొస్తాడు సుక్కు. నాలో వాళ్ళ వదిననే చూసుకుంటాడో. తనలా అమాయకంగా నేనొక్కదాన్నే వున్నాననో. ఏమో.

రైఫిల్‌ని అటూయిటూ తిప్పాడు. రెండు చేతుల్తో ఆపాయ్యంగా తడిమి చూశాడు. నాకేసి చూస్తూ ఆశగా నవ్వాడు. ఆ కళ్ళల్లో ఎప్పుడూ లేని మెరుపు, ధైర్యం ఏదో కనపడి నేనూ ధైర్యంగా ప్రోత్సహించాను. నవ్వుతూ పలకరించాను.

"నేర్చుకుంటావా?"

ఔనన్నట్టు తలవూపాడు తప్పితే ఏమీ మాట్లాడలేదు. రైఫిలే కావాలంటున్నాడో నేర్చుకుందామనుకుంటున్నాడో స్పష్టం కాలేదు.

మేం వెళ్ళిపోతుంటే అర కిలోమీటరుదాకా వెనకవెనకే వచ్చాడు. ఏంటని అడిగితే చెప్పాడు. అలా మరికొంతదూరం వచ్చాడు. కమాండర్ ఏదో సర్దిచెప్పాడుగానీ ఒక్కమాటా బదులు పలకలేదు. గూడేనికి పోతూ పోతూ నావేపే చూస్తూ వెళ్ళాడు. ధైర్యంగా వుండమని నేను పిడికిలెత్తి సాల్యూట్ చేశా. సుక్కు కళ్ళల్లో ఏదో ధైర్యం తొణికిసలాడింది.

*　　*　　*

ఆ సీజల్లోనే మా స్క్వాడ్ మెంబర్ లచ్చన్న పెళ్ళి జరిగింది. సుక్రి ఏరికోరి లచ్చన్నని పెళ్ళి చేసుకుంటానంది. సుక్రి మైని చెల్లెలే.

ఆ పెళ్ళికి వదినతో పాటు సుక్కు కూడా వచ్చాడు.

మాకు ముందే తెల్సింది వాళ్ళ గూడెంలో ఈ మధ్య జరిగిన సంఘటన. వెదురు కొట్టం – కూలి పెరిగేదాకా – అని సమ్మె చేస్తున్న వాళ్ళల్లో యిరవై మందిని పట్టుకుపోయారట పోలీసులు. అందులో సుక్కు ఒకడు. ఇది తెల్సి గూడెమంతా పొలాలకాన్నించే పరిగెత్తి అడ్డం తిరిగింది. అంతలో పోలీసువ్యాన్ బురదలో దిగబడిపోయింది. అంతమందిని చూసి అందర్నీ వదిలేసి వెళ్ళిపోయారు వాళ్ళు. ఆ సంఘటన ఆ గూడేల్లో ఎంతో ధైర్యాన్నిచ్చిందో.

అభినందిస్తూ మైనికేసి సుక్కుకేసి చూశా. వాళ్ళందరూ ఎంతో అభిమానంగా నాకేసి చూశారు.

ఆ పూట లచ్చన్న పెళ్ళిసభ కన్నా ముందు మీటింగ్ వేశాడు కమాండరు. స్క్వాడ్‌లో చేరితే ఎన్నికష్టాలు ఎదుర్కోవాల్సి వుంటుందో మరోసారి సుక్రికి చెప్తున్నట్టుగా అందరిముందూ వివరించాడు.

"కొద్దిరోజులు స్క్వాడ్‌లో తిరిగాక మళ్ళీ గూడేనికి వెళ్ళిపోతానంటే మా అభ్యంతరం ఏమీలేదు. కాని వాళ్ళకు తెలిస్తే యింతకాలం ఎక్కడెక్కడ తిరిగావో చెప్పమని ఎన్ని చిత్రహింసలైనా పెట్టొచ్చు. ప్రాణం పోయినా పోవచ్చు. అంతేగాక యింటికాడిలా వేళకు అంబలి సైతం దొరకదు. మగవాళ్ళలా అన్ని పనులూ చేయాలి. స్క్వాడు నడుస్తున్న మధ్యలో కడుపునొప్పి అన్నా స్క్వాడ్ ఆగదు. స్క్వాడ్‌తోపాటు నొప్పితోనైనా నడవాదల్సిందే."

"నాకు అవన్నీ తెలియకనే స్క్వాడ్‌లోకొద్దామనుకున్నానా?" అన్నట్టుచూసి కిలకిలా నవ్వింది

సుక్రి.

సుక్రి స్క్వాడ్‌లో వెళ్ళడం మైనికి సంతోషంగా వుంది. అంతకన్నా స్క్వాడ్ అన్న తనకు మరిది కావడం వదినని బాగా ఉక్కిరిబిక్కిరి చేస్తోందని గమనించాడు సుక్కు.

ఊరందరి కళ్ళు సంతోషంతో మెరుస్తున్నాయి. కాని మైని తండ్రికే బాగా దిగులుగా వుంది.

పెద్దకూతురు మైనికూడా యిల్లు సొచ్చుడు పద్ధతిలో పెళ్ళిచేసుకోవటంతో పైసా కన్యాశుల్కం రాకుండాపోయింది. సుక్రికైనా ఓలి రాక పోతుందా అనుకుంటే అది యింతపని చేసింది ! ఇలాంటిదేదైనా చేస్తుందేమోననే ముందే జాగ్రత్తపడ్డాడు. తూర్పుపల్లెలో ఓ సంబంధం చూశాడు, కాబోయే అల్లుడికి సుక్రి మూడోపెళ్ళాం అవుతుంది. అయితేనేం ఎవరిపని వాళ్ళు చేసుకొని బతుకుతారు. ఓలికింద తనకు దున్నపోతు వచ్చేది. దున్న పోతుంటే వ్యవసాయానికి ఎంత ఆసరా ! నీయువ ! అన్నలంటూ వచ్చి యిలా మా ఆడి పోరగాన్లను ఎగేసుకుపోతున్నరేంది?

ఈ మాట ముందే తెల్సి పదిహేను రోజుల క్రితమే గూడెం పెద్దలు మైని తండ్రిని సముదాయిచారు. ఇప్పుడు మరోసారి అదే మాట చెప్పారు. ఆసరికే తండ్రి అంగీకరించినా ఆనవాయితీ ఆపలేదు వాళ్ళు.

“మన అన్నలు కన్న తల్లిదండ్రులను, సొంత అక్కాచెల్లెండ్లను, అన్నదమ్ములను విడిచిపెట్టి యింతదూరం వచ్చింది మనకోసం. వాళ్ళు ప్రాణాలు ధారపోస్తోంది మన రాజ్యం కోసం. నీ దున్నపోతు కోసం సుక్రిని దానికి యిష్టంలేని వాడికిచ్చి పెళ్ళిచేస్తావా ? అదీ మూడోపెళ్ళి! వాడు ఏమంత మంచివాడనీ ? పెళ్ళాలను పొట్టుపొట్టు కొట్టి వాళ్ళు సంపాయించింది గుంజుకుని తినుకుంటూ తాగుకుంటూ తిరుగుతున్నాడు.

పెళ్ళితంతు అయ్యాక మీటింగ్ పెట్టాడు కమాండరు. ఇచ్చంపల్లి నిర్మించకూడదని అందరూ ఒక్కమాటపై నిలబడ్డారు.

మేం వెళ్ళిపోతుంటే సుక్కు మళ్ళీ వెనుకవెనుకే అంతదూరం వచ్చాడు. నేను మళ్ళీ వస్తాంకదా అని చెప్పడంతో వెనక్కి వెళ్ళిపోయాడు.

* * *

ఈ సారి వేసవిలో తునికాకు కూలీపోరాటం యుద్ధంలా అయిపోయింది. ప్రభుత్వం పావలావున్న కూలీని పదిపైసలకు తగ్గించింది. అయిదువేలమంది పోలీసుల్ని దింపింది. అయినా పౌరుషంతో ఆకలికి మాడుతూనే అన్నమాటమీద నిలబడ్డారు వాళ్ళు. ఆకు తెంపలేదు.

ఆ యుద్ధ హడావిడితో, ఆకలితో గూడేలన్నీ ఏపూట ఏమవుతుందోనని అనుక్షణం భయంతో బిక్కచచ్చిపోయాయి.

పోలీసుల బలగం యింత వుంటుందా? అన్నలు చెప్తే ఏమో అనుకున్నాం. అన్నలు చూస్తే చాలా కొద్దిమంది మరి ఎలా? అందర్లోనూ యిదే ఆలోచన.

* * *

పసిపిల్లల ఆకలి ఆర్తనాదాలతోనే వేసవి ముగిసి వర్షాకాలం వచ్చేసింది. వాన పడీపడీ అప్పుడే తగ్గుతోంది.

ఓ మధ్యరాత్రి లేచాడు సుక్కు. చీకట్లో పొలంవేపు చూశాడు. ఏతంపోసే బావి ఎక్కడుందో! అంతటా నీళ్ళే. కొంచెంసేపు చూరుకింద మద్ది మొద్దుమీద కూర్చున్నాడు.

అన్నలు కనపడింది నిజంగానో కలలోనో యింకా తేల్చుకోలేక పోయాడు సుక్కు. నెగడు వెలుగుకు తన బట్టలు సర్దుకొని సంచీ తీసుకుని వర్షంలో, ఆ వరదల్లోనే బయల్దేరాడు. మాకోసం అటూయిటూ తిరిగాడు. రెండు రోజులు గడిచిపోయాయి. అన్నా వదినా సుక్కు ఏమైపోయాడో తెలీక కంగారు పడిపోయారు.

మేం పదిరోజులకు అటు వెళ్తే ఈ విషయం తెల్సింది.

ఆ రోజు మీటింగ్ చాలాసేపు జరిగింది. సుక్రికి చెప్పినట్టు ఎన్ని చెప్పినా సుక్కు భయపడలేదు. లచ్చన్న సుక్రిలాగే నిన్నుకూడా వేరే స్క్వాడ్‌లోకి పంపిస్తాం అని అన్నప్పుడుమాత్రం కొంచెం బిక్కమొహం వేశాడు. కొంచెం అలవాటయ్యేదాకా మన స్క్వాడ్‌లోనే వుండనీ అని బతిమాలాను కమాండర్ని. కమాండర్ సరేనన్నాడు.

ఇక అప్పుడు చూడాలి సుక్కు సంతోషం.

మాలాగా ఆలివ్ గ్రీన్ డ్రెస్సు వేసుకుని ఊరివాళ్ళకు లాల్ సలాం చెప్పాడు.

సుక్కుఅన్న సోమన్నకు దుఃఖం ముంచుకొచ్చింది. చిన్నప్పట్నించి తన చేతుల మీద పెరిగినవాడాయె. సోమన్న పిల్లలు వలవలా ఏడ్చారు. మైనికి చెల్లెలు పోతానన్నపుడు ఎంత సంతోషం కలిగిందో – మరిది పోతానంటే అంత దుఃఖం వచ్చింది. అయినా సోమన్నకన్నా దైర్యంగా కళ్ళొత్తుకొని పిడికిలెత్తి మరిదికి వీడ్కోలు పలికింది.

* * *

లోతట్టు అడవి బాగా చిక్కగా వుంది. నాలుగడుగుల దూరంలో ఏంవుందో కన్పించడంలేదు. మధ్యాహ్నం రెండు దాటింది. స్క్వాడ్ వడివడిగా నడుస్తోంది. నేను నడుస్తూనే ఫెడీల్మని పడిపోయా.

అంతకు ముందురోజునుంచి నిద్రలేదు తిండీలేదు. నేను ఆ ఉదయమే ముట్టు అయ్యాను. నాకు ముట్టు వచ్చినపుడల్లా శూలనొప్పి, దీనికన్నా మూడు రోజుల ముందు నుండే మలేరియా జ్వరం అయినా నా ఒక్కదానికోసం స్క్వాడ్ పని ఆడిపోకూడదు కదా ! అసలు – కమాండర్‌కు యివన్నీ నేను చెప్పుకోలేను. పేరుకు భర్తే అయినా ఏదైనా చెప్పుకుందామంటే పెళ్ళాం కాబట్టి – అని అనుకుంటారని కాబోలు – అందరి ఏదటే చెప్పమంటాడు, అందరి ఎదుటా అన్ని విషయాలు ఎలా చెప్పను ? సిగ్గనిపిస్తుంది.

ఏం మాట్లాడకుండా అన్నీ వినే సుక్కు అంటే నాకెంతో అభిమానం. సుక్కు నాదగ్గరే హిందీ నేర్చుకున్నాడు. నా దగ్గర మాత్రం యిపుడు ఏ బిడియమూ లేదు. నేనూ నా బాధలన్నీ సుక్కు తోనే వెళ్ళబోసుకొంటాను.

అందుకే ఓ సారి రైఫిల్ పట్టుకొమ్మని యిచ్చాను. అప్పటికి సుక్కుకు యింకా రైఫిల్ రాలా. అన్నీ నేర్చుకున్నాడుగానీ రైఫిల్ ఎపుడొస్తుందోనని రంధి పెట్టుకున్నాడు. అదంతాచూసి నేనే యిచ్చా. దాంతో కమాండర్ అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు. సుక్కుకు నా మీద మరింత గురి కుదిరింది. అదే నన్నిలా బతికించిందేమో.

నేను చాతకాక నిలువునా పడిపోయానా ! సరిగ్గా అదే సమయానికి పోలీసులు మా

ఇక నన్ను ఒకరితర్వాత ఒకరు భుజాలమీద మార్చుకుంటూ దాదాపు పరుగుతీస్తున్నారు.

అప్పుడు నేను సుక్కు భుజం మీద వున్నాను.

అంత నీరసంలోనూ నాకు ఆశ్చర్యం వేసింది. చుట్టురా కొండలు. ఇంత లోపలిదాకా పోలీసులు ఎలా రాగలిగారా ? అర్థంకాలా.

కమాండర్ ఏదో స్థిరనిశ్చయానికొచ్చినట్టు అందరికీ సైగలు చేశాడు. స్క్వాడ్ మూడు కొండ్లు కాల్చింది.

పోలీసులు మూడువైపులా చుట్టుకొస్తున్నారు.

పరిగెడుతూ పరిగెడుతూ కొంత సేపటికి స్క్వాడ్ ఒకవేపు అయిపోయింది. మేం యిద్దరం చిక్కుబడిపోయాం.

సుక్కు అమాయకుడనుకున్నా కానీ ఎంతో ఉపాయశాలి. అని అప్పుడే తెల్సింది.

పోలీసుల కళ్ళు కప్పడానికి అటు 'ఉరికి ఒకసారి ఇటూ ఉరికి ఒకసారి రెండు దిక్కులనుండి కాల్పులు జరిపాడు. ఓ గ్రెనేడూ విసిరాడు.

అవి వాళ్ళకు వెనుకనుంచి వచ్చాయి. పోలీసులు ఁమాన్పడి పోయారు. ఏం చేయాలా వాళ్ళు నిర్ణయించుకునేలోగా స్క్వాడ్ ఎటో తప్పుకోగలిగింది.

మేం వున్న వేపు ముప్పయిమందిదాకా పోలీసులు పరిగెత్తుకొస్తున్నారు. వాల్లసలు పారిపోతున్నారో మా వెంటపడ్డారో తెలియదు. ఆలోచించడానికి సమయంలేదు.

నన్ను ఏదైనా పొదలో వదిలి పెట్టి సుక్కును తప్పుకోమన్నాను.

ఎంత చెప్పినా అలాగే నిలబడిపోయాడు సుక్కు.

అదృష్టం కలిసొస్తే యిద్దరం మళ్ళీ కలుసుకుందాం ప్రస్తుతం నువ్వొక్కడివైనా బతకొచ్చు. పరిగెత్తు అంటే కదలడు.

చివరకు ఏమనుకున్నాడో ఏమో. అప్పటికే అలసిపోయిన సుక్కులో అంత శక్తి మళ్ళీ ఎలావచ్చిందో. ఎగపోస్తూ నన్ను దింపినవాడల్లా మళ్ళీ భుజమ్మీద వేసుకునీ ఒకటే పరుగందుకున్నాడు.

ఆ ఎగపోత విన్పించి కాబోలు మాతలల మీంచి గుళ్ళు దూసుకుపోతున్నాయి.

మేం మళ్ళీ సూర్యోదయాన్ని చూస్తాం అనే ఆశ పూర్తిగా చచ్చిపోయింది. నా కళ్ళు జ్వరంతో పొగలుకక్కుతూ మండుతున్నాయి. శూల నొప్పితో నాకు తెలియకుండానే బాధగా మూలుగు విన్పిస్తోంది. ఏదీ సరిగ్గా కన్పించడంలేదు.

అప్పుడే నా దండచెయ్యికి యిలా గుండు దిగింది. అది సుక్కు కణతలోంచి దూసుకుపోవడం వెంట్రుకవాసిలో తప్పింది.

నా బాధంతా పళ్ళతో బిగపట్టుకున్నాను. అన్నీ కలిసి - దుఃఖం ఎగసి ఎగసి వస్తోంది.

ఏడిస్తే ఎలా ? సుక్కు భయపడవచ్చు. నా బాధతో నేను ఏడుస్తోంటే ప్రాణభయంతో ఏడుస్తున్నాననుకుంటాడేమో.

వెక్కిళ్ళొస్తున్నాయి. వెక్కిళ్ళ ధ్వనికి పోలీసులు యిటువస్తారమో పెదవులు కొరుక్కుని అప్పటికే పళ్ళుదిగి రక్తం కారుతున్నాయి. చెయ్యి యింకా రక్తం స్రవిస్తూనే వుంది.

వెంటబడ్డారు.

కళ్ళు, మంటలు, పోట్లు, ఒళ్ళంతా పొయ్యిలా మండుతోంది. చలి జ్వరంతో ... వణికిపోతున్నాను. గాయం అపుడపుడే నొప్పి తెలుస్తోంది. ఏదో మగత కమ్ముతోంది. ... వాలిపోయింది.

సుక్కు చూడకుండా ఓసారి కళ్ళు తుడుచుకున్నాను. సుక్కుకోసం కొంచెం ధైర్యం... వున్నట్టు కన్పించే ప్రయత్నం చేశాను. చివరిసారిగా పిడికిలెత్తాను.

సుక్కు నన్నూ దండచెయ్యినీ సరిచేసినట్టు లీలగా అన్పించింది. లాల్‌సలాం చెప్తా... ఏదో కలలోలా వినపడింది.

ఏదీ సరిగ్గా గుర్తులేదు. పూర్తిగా మగతలోకి వెళ్ళిపోయాను. అలా ఎన్ని రోజులున్నా... తెలియదు.

ఎవరో నన్ను పిలుస్తూ కదిలిస్తున్నారు. ఒళ్ళంతా నీరసంగా వుంది. నాపై ... యింకా ప్పర్శ వచ్చినట్టుగా లేదు. మెల్లి మెల్లిగా ఒళ్ళంతా స్పర్శ రావడం మొదలైంది... అలసటగా కళ్ళు తెరిచాను.

చీమలు పట్టేసిన నా ఒంటిని మెల్లిమెల్లిగా తుడుస్తున్నాడు సుక్కు. ఇంకా ... అలికిడి వినిపించి అటువేపు చూశాను. స్క్వాడ్ నా ఎదురుగా నిలబడి వుంది. కమాండర్... బ్యాండేజీ అవీ తీస్తున్నాడు. అప్పటికే దండ చెయ్యికి కట్టు కట్టేసినట్టున్నారు. కదలబోయా... తుంటికి యింజక్షన్లు చేశారేమో. నొప్పి అపుడపుడే స్పర్శలోకి వస్తోంది.

ఒక్కసారిగా కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. నేను మళ్ళీ స్క్వాడ్‌ను చూస్తాననుకోలే... అది దుఃఖమో ఆనందభాష్పాలో శారీరక బాధో ఏదీ సరిగ్గా చెప్పలేను.

స్క్వాడ్ కంట తడిపెట్టినట్టుంది. కమాండర్ నా కన్నీళ్ళు తుడిచాడు. ... తడిపెట్టినట్టున్నాడు. వెచ్చగా రెండు కన్నీటిబొట్లు నా చెంపలపై రాలాయి.

నా కోసం అందరి ఎదుటా కన్నీళ్ళు పెట్టడం అదే మొదటిసారి. కమాండర్లోని కఠిన... వెనక దాగివున్న నాభర్త మొదటిసారిగి నాకు అందరి ఎదుటా కన్పించినట్టయింది. ... అందరిఎదుటా అప్యాయంగా పిలిపించుకోవాలన్న ఎన్నాళ్ళ తపనో యిలా తీరింది.

ఇక కన్నీళ్ళు ఆగలేదు.

**అరుణతార మాస పత్రిక, జులై 198...**